షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు　　తెలుగు దినపత్రిక

సంపుటి : 1　సంచిక : 333　ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్　శుక్రవారం 8 నవంబర్ 2024　పేజీలు 8 : వెల 5/-　ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 8 November 2024 PAGES : 8 PRICE : 5/-

## కరీంనగర్ పదవ డివిజన్‌లో అక్రమ నిర్మాణాన్ని ఆపడంలో మున్సిపల్ అధికారులు విఫలం.

### రోడ్డు పైకి వచ్చి నిర్మాణం చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోరా?


### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 07** కరీంనగర్ నగరంలోని పదవ డివిజన్ లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని అడ్డుకట్ట వేయడంలో మున్సిపల్ అధికారులు విఫలం అయ్యారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ కరీంనగర్ నగర పరిధిలోని పదవ డివిజన్ లో భూమి బకెట్ హాల్ పక్కన హనుమాన్ నగర్ లో స్వశక్తి కాలేజీ నుండి కోతి రాంపూర్ వెళ్లే బైపాస్ రహదారిపై బహుళ అంతస్తుల భవనం పూర్తిగా ప్రభుత్వ నిబంధన లు తుంగలో తొక్కిందని రోడ్డుకు ఐదు ఫీట్లు వెనుకకు జరిగి కట్టాల్సిన భవనం రోడ్డు ముందరికి 10 ఫీట్లు వచ్చి భవనం నిర్మిస్తున్నా మున్సిపల్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యొక్క భవనం అక్రమ నిర్మాణం పై గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని గతంలో అక్రమ నిర్మాణం పై అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్పా చేసిందేమీ లేదని పేర్కొన్నారు. నిస్సిగ్గుగా ప్రధాన రహదారిపై నే ఇంత అక్రమ నిర్మాణం జరుగుతుంటే మున్సిపల్ అధికారులు ఏమి చేస్తున్నట్లు అని ఆయన ప్రశ్నించారు. రోడ్డుపై చిన్న భవనాన్ని రెండు ఫీట్లు ముందుకు వచ్చి నిర్మిస్తే హుటా హుటిన అధికారులు వచ్చి కూలగొట్టిన సంఘటనలు కరీంనగర్ లో కోకొల్లలుగా ఉన్నాయని కానీ నడిరోడ్డుపై అక్రమన చేస్తే మాత్రం పట్టించుకోకపోవడం చూస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారుల పని ఏ విధంగా ఉందనేది అర్థం చేసుకోవాలన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని రోడ్డుపై నిర్మాణాలు చేస్తున్న పదవ డివిజన్ భవనాలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఆందోళన తప్పదని పైడిపల్లి రాజు అధికారులను హెచ్చరించారు.

## గొర్రెల కాపరుల పై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి నవంబర్ 07** మహాదేవ్ పూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామాన్ని చెందిన కొంతమంది మేత కోసం గొర్రెల కాపర్లు పలిమేల మండలంలోని బూరుగుడెం గ్రామానికి కొంతమంది గొర్రెల కాపర్లు వలస వెళ్లగా గొర్రెలు రాత్రివేళ గొర్రెల రక్షణ కోసం పడుకో పెట్టడానికి చుట్టూ వలలు వేసుకొని ఉన్న సమయంలో గురువారం తెల్లవారుజామున కొంతమంది ఫారెస్టు అధికారులు వచ్చి అడివిలో గొర్రెల రక్షణ కోసం ఎవరిని అడిగి వలలు జాలీ లు పెట్టుకున్నారని గొర్ల కాపర్ల ను వారు ఇష్టం వచ్చినట్టు తిడుతూ వలలు జాలీలు పీకి వేసి దౌర్జన్యం చేశారని గొర్రెల కాపర్లు ఆరోపించారు. అనంతరం రాపల్లి కోట గ్రామానికి చెందిన అక్కడికి వెళ్లి ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి జాలీలు వలలు తీసుకున్నామని తెలిపారు ఈ సందర్భంగా గొర్రెల కాపర్లు మాట్లాడుతూ మేత కోసం వలస వెళ్లిన మమ్ములను ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం చేయడం ఎంత వరకు సమంజసం తాము ఫారెస్టు భూములను దున్నుకోవడం లేదని కేవలం గొర్రెల మేత కోసం వాటి రక్షణ కోసం వలలు జాలీ లు వేసుకున్నాం తప్ప ఫారెస్ట్ భూములకు గాని చెట్లకు గాని ఎలాంటి హాని చేయ లేదని గొర్రెల కాపర్లు తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరిగితే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని యాదవ సంఘాలు హెచ్చరించారు.

## నాణ్యమైన విద్య అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

- థాంక్యూ సీఎం సార్..గురుకుల విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..
- డైట్ ఛార్జీలు పెంచినందుకు విద్యార్థులు సీఎంకు కృతజ్ఞతలు
- గురుకులాల్లో పరిస్థితులను సీఎం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.
- అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది
- చదువుతో పాటు స్కిల్స్ ఉంటేనే ఉద్యోగాలు



హైదరాబాద్

సచివాలయంలో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గానికి చెందిన విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం విద్యార్థులతో మాట్లాడుతూ. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం. చదువుతో పాటు స్కిల్స్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయి. అని విద్యార్థులకు సీఎం సూచించారు. డైట్ ఛార్జీలు పెంచినందుకు విద్యార్థులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. గురుకులాల్లో పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. - మిగతా3లో



## వాటిపై ఫోకస్ పెట్టిన హైడ్రా

- ప్రత్యేక టీమ్‌తో బెంగళూరుకు కమిషనర్ రంగనాథ్
- బెంగళూరులో హైడ్రా బృందం పర్యటన
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ నేతృత్వంలో అక్కడి చెరువులపై అధ్యయనం
- ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలో చెరువుల సందర్శన
- నివాసాల మధ్య చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణ

హైదరాబాద్

చెరువుల పునరుద్ధరణ, విపత్తుల నిర్వహణపై అధ్యయనానికి హైడ్రా అధికారుల బృందం బెంగళూరు బాట పట్టింది. బుధవారం హైడ్రా అధికారులు బెంగళూరు వెళ్లగా, ఇవాళ కమిషనర్ రంగనాథ్ అక్కడికి చేరుకున్నారు. రెండు రోజుల పాటు బెంగళూరులోనే పర్యటించి అక్కడి చెరువుల పునరుద్ధరణపై సీనియర్ శాస్త్రవేత్తలు, పర్యావరణ ప్రముఖులతో సమావేశం కానున్నారు. యెల్లంకలో - మిగతా3లో

### 'ఒకే ఒక్కడు ఎనుముల రేవంత్ రెడ్డి'

## పుస్తకాన్ని ఆవిష్కరించిన టీపీసీసీ చీఫ్

- రేవంత్ రెడ్డి విలక్షణమైన నాయకుడన్న మహేశ్ కుమార్ గౌడ్
- రాజకీయాల్లో డైనమిక్ లీడర్‌గా ఎదిగిన వ్యక్తి అని ప్రశంస
- రేవంత్ సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్ష




హైదరాబాద్

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో 'ఒకే ఒక్కడు ఎనుముల రేవంత్ రెడ్డి' పుస్తకాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ రచయిత వేణుగోపాల్ రెడ్డి రాశారు. ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి విలక్షణమైన నాయకుడు అన్నారు. చిన్న వయస్సులోనే రాజకీయాల్లో డైనమిక్ లీడర్‌గా ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధ పాలన చేస్తున్న కేసీఆర్‌పై - మిగతా3లో

## ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ

- భారత్, అమెరికా మధ్య ఉన్న వాణిజ్య బంధాన్ని గుర్తు చేసిన మోదీ
- 2019 సెప్టెంబర్‌లో హూస్టన్‌లో జరిగిన హౌడీ మోడీ ఈవెంట్‌ను కూడా ప్రధాని మోదీ గుర్తు చేశారు



## కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయి

- కాంగ్రెస్ పాలనపై 11 నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందని వ్యాఖ్య
- బీజేపీకి సంస్థాగత ఎన్నికల వ్యవస్థనే ఊపిరి అన్న కిషన్ రెడ్డి
- ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపు



# చెరువులు - కుంటల పై కడుతున్న తహసిల్ శిస్తు ను ప్రభుత్వం మాఫీ చేయాలి

**– మత్స్య సహకార సంఘాల జిల్లా డైరెక్టర్ తోకల రాజు డిమాండ్**



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 07:** ప్రతి సంవత్సరం చెరువులు కుంటలపై మత్స్య సహకార సంఘాలు కడుతున్న తహసీల్ శిస్తును 2024 - 25 సంవత్సరానికి మాఫీ చేయాలని మత్స్య సహకార సంఘాల జిల్లా డైరెక్టర్ తోకల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని మొగిలిపేట గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన గంగ పుత్రుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం వంద శాతం చేప పిల్లలు జూన్ జూలై నెల చివరి నాటికి చెరువుల్లో వదిలే వారని దానివల్ల వేసవి కాలం వచ్చేనాటికి చేపలు పెరిగి మంచి దిగుబడి వచ్చేదని కానీ నేటి ప్రభుత్వం వంద శాతం వచ్చే ఉచిత చేప పిల్లల సంఖ్యను ఎంతో కొంత పెంచాల్సింది పోయి దానికి బదులుగా వాటి సంఖ్యను తగ్గించి కేవలం యాభై శాతం మాత్రమే చేప పిల్లలను వదలడం అది కూడా నవంబర్ నెలలో చెరువులు కుంట లలో వదలడం వల్ల వేసవి కాలం వచ్చే సమయానికి చేపలు పెరగక మేము ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది కాబట్టి ఈ సంవత్సరం తహసిల్ శిస్తు ను మాఫీ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి సమావేశంలో గంగపుత్ర సంఘం సభ్యులు తోకల శివ కుమార్ దుబాక రాము,బొల్లి నర్సయ్య, తోకల గణేష్, గడ్డం రమేష్, దుబాక గణేష్,బొల్లి భాస్కర్ మాణిక్యం తోకల భూమయ్య దుబాక అశోక్ గడ్డం శ్రీనివాస్ తోకల శ్రీధర్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం నేటి పర్యటనలో నైనా ఆలేరు రెవెన్యూ డివిజన్ ను ప్రకటించాలి

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 07:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి యాదగిరిగుట్ట పర్యటన సందర్భంగానైనా ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఆలేరు ఆర్యవైశ్య భవన్ లో జరిగిన ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సమావేశంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం కమిటీ నాయకులు ఆర్ జనార్ధన్ చెక్క వెంకటేష్ ఇక్కిరి సహదేవ్ గంగేశ్ లు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వెంటనే ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తూ అధికారికంగా ప్రకటించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి మోసం చేసిందని గుర్తు చేస్తూ నేడు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముఖ్యంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా అదే ధోరణి వ్యవహరించడం బాధాకరమన్నారు. అధికారం చేపట్టి సంవత్సరం కావస్తున్నా రెవెన్యూ డివిజన్ పై స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవలి కాలంలో ఏటూరు నాగారం ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించిందని కాని ఆలేరు ప్రాంత ప్రజలు రెవెన్యూ డివిజన్ కోసం సంవత్సరాలుగా నిరంతరం పోరాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం దృష్టికి ఎన్నోసార్లు మొర పెట్టుకొనడమే కాక అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఆలేరు ప్రజల పట్ల చిన్నచూపు చూడడం దారుణమన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ పై స్పష్టమైన వైఖరి రానట్లయితే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు సముద్రాల సత్యం కామిటికారి అశోక్ బాంబే రవి ఎలగల కుమారస్వామి మంచన మల్లేశం వీరబోయిన స్వామి దార ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## అమర వీరుల ఆశయ సాధనకై కృషి చెద్దాం



**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 07:** అమర వీరుల సంస్మరణ సభలలో భాగంగా ఖానా పురం మండల చిలుకమ్మ నగర్ గ్రామంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా హాజరైన సిపిఐ ఎంఎల్ నర్సంపేట జోనల్ కమిటీ నాయకులు ఈ రెల్లి రామచందర్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం దేశ ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటంలో అమరులైన వీరులెందరో ఆ వీరులను పేరు పేరునా తలుచుకుంటూ విప్లవాభివందనాలు తెలియజేశారు. దేశంలో జరిగిన సాయుధ రైతాంగ తెలంగాణ పోరాటం నుండి నక్సల్ బరి పోరాటం శ్రీకాకుళ గిరిజన పోరాటం వరకు కొమురన్న మంగన్న చంద్ర పుల్లారెడ్డి తరిమిన నాగిరెడ్డి కాల్ సన్యాల్ నీలం రామచంద్రయ్య బత్తుల వెంకటేశ్వరరావు అంతిరెడ్డి పులక కొండన్న మండల సుబ్బారెడ్డి విమానం రామారావు కోటన్న మదన్న జస్వంత రావు ఎందరో విప్లవకారులు చూపిన మార్గంలో జీవితాంతం పోరాడుతామన్నారు. అమరవీరుల ఆశయ సాధనకై నిరంతరం కృషి చేద్ధామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రైతు కూలి సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు బానోతు రాము బాదావత్ దేవా రవి అజ్మీరా రాజు అజ్మీరా దసురు జరుపుల లక్ష్మన్ చంద్రు తడుగుల కుమార్ అశోక్ భూక్యా రామోజీ హరి వీరన్న రైతు కూలి సంఘం జిల్లా నాయకులు బోనగిరి సారయ్య ఎస్ కె అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత తో ఉద్యమం చేసి సంత స్థలాన్ని కాపాడుకుంటాం



**సంత స్థలం పరిరక్షణ కోసం కార్యాచరణ సిద్దం**


**శ్రీ వేణుగోపాల స్వామి భూమి పరిరక్షణ సమితి సభ్యులు**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 07:** వనపర్తి జిల్లా పెబ్బేరు లో ఇటీవల సంత స్థలం పై హైకోర్టు పట్టాదారులైన పూజారులకే అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో సంత స్థలం కాపాడుకోవడం కోసం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసినట్లు శ్రీ వేణుగోపాల స్వామి భూమి పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పెబ్బేరు సంతలో నిర్వహించిన సమావేశంలో పట్టణ ప్రజలు అన్ని రాజకీయ పార్టీల నేతలు సంత భాగస్థులు ఇచ్చిన సలహాలు సూచనల మేరకు కార్యాచరణను రూపొందించారు. ముందుగా సభ్యులు మాట్లాడుతూ.. ఐక్యత తో ఉద్యమం చేసి సంత స్థలాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. సంత పరిరక్షణ సమితి అధ్యక్షుడు బాలస్వామి,సభ్యులు దయాకర్ రెడ్డి సహదేవుడు కార్యాచరణను ప్రకటించారు. పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో పెబ్బేరు పట్టణ,మండల ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. తర్వాత సంత స్థలానికి సంబంధించిన సర్వే నంబర్ల రిజిస్ట్రేషన్ లను నిలిపివేత కు తహసీల్దార్ ఆర్డీవో లకు వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఆ తరవాత హైదరాబాద్ లో జరిగే ప్రజా దర్బార్ కు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి కి వినతిపత్రం ఇస్తామని చెప్పారు. తరువాత వంట, వార్పు పట్టణంలో మండలంలో నిరసన ర్యాలీలు బందు తదితర కార్యక్రమాలు చేస్తామన్నారు. చివరగా పెబ్బేరు నుంచి వనపర్తి వరకు పాదయాత్రగా కలెక్టరేట్ కు వెళ్లి కలెక్టరుకు వినతిపత్రాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు వర్తక వ్యాపార సంఘం సభ్యులు సంత కాంట్రాక్టర్లు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలు జీరో దందాల నుండి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 07:** అక్రమ వ్యాపారాలను,జీరో దందా ల నుండి ప్రభుత్వం రైతులను కాపాడాలని కోరుతూ సీపీఐ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మరిపెడ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ మాట్లాడుతూ మరిపెడ మండల కేంద్రంలో మరిపెడ చుట్టుపక్కల గ్రామాల్లో రైతులకు చేతికి వచ్చిన పత్తి, వరి ధాన్యాలను గ్రామాలలో కొంత మంది దళారులు గా మారి పత్తిని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జీరో వ్యాపారం చేస్తు 6200 - 6400 పత్తిని కోనుగోలు చేసుకుంటు కనీసం సీసీఐ మద్దతు ధర 7500 ఇవ్వకుండా రైతులను మోసం చేస్తు తూకంలో మోసం చేస్తూ అమాయకులైన రైతులను వ్యాపారులు దోచుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా మండల కేంద్రం లో షాపులను ఏర్పాటు చేసుకొని ఎటువంటి అనుమతులు లేకుండా పత్తిని కొనుగోలు చేస్తున్నారని అన్నారు. కొన్ని గ్రామాల్లో ఐకెపి సెంటర్లు లేని చోట వ్యాపారులు ధాన్యం కొనుగోలు కూడా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. కాబట్టి వీటినన్నింటిపై తగు చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి రషీద్,కర్ణ,వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గా దిగజర్ల శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 07:** తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన దిగజర్ల శ్రీనివాస్ ఎంపిక అయ్యారు. గత దశాబ్ద కాలంగా సంఘం అభ్యున్నతికి కృషి చేస్తూ పద్మశాలి ల హక్కుల సాధనకు కృషి చేస్తున్న ఆయనకు రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎంపిక కు సంహరించిన రాష్ట్ర అధ్యక్షులు వల్ల కంటి రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ, కోశాధికారి పెండెం రమేష్ లతో పాటు మహబూబాబాద్ జిల్లా మరిపెడ పద్మశాలి ప్రతినిధులకు కులస్థులకు ప్రత్యేక కృత్షతలు తెలిపారు. ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వే లో పాల్గొనండి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబర్ 07:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం అయిన సందర్భంగా కుటుంబ సర్వే చేస్తున్న అధికారులతో పాటు వారితో కలిసి కాంగ్రెస్ నాయకులు కూడా సర్వేలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులతో పాటు నాయకులు కూడా ఎన్యుమారెటర్స్ తో ఉంటూ కుటుంబ సర్వే వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ ప్రజల్లో కుల గణన గురించి స్పందన ఎలా ఉందో తెలుసుకోవాలని సూచించారు. ఈ నెల 26 వరకు కుటుంబ సర్వే ఉంటుందని ప్రతి ఒక్క కుటుంబం సర్వేలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

## కేజీ బీవీ ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి

**ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం**



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి నవంబరు 07:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని కేజీ బీవీ యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు చల్ల సునీత యూనియన్ సభ్యులు విజయ రాజేశ్వరి నళిని కవిత తదితరులు గురువారం రోజు కాటారం మండలంలో పర్యటించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం అందజేశారు ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఉద్యోగులు తెలిపారు.

## విద్యార్థులలో సైన్స్ పట్ల ఇష్టాన్ని పెంపొందించాలి



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 07:** విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఇష్టాన్ని పెంపొందించాలని నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను ఏసీపీ కిరణ్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. విద్యార్థులు ఇలాంటి సృజనాత్మక పోటీల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ జయుడు జన విజ్ఞాన వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిసలు కావొద్దు

...ఎస్సై రజనీకర్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబర్ 07:** ఇటీవలి కాలంలో మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు కొందరు విద్యార్థులు బానిసలుగా మారి తమ ఉజ్వల భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆలేరు ఎస్సై రజనీకర్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాల్య దశలో మంచి అలవాట్లతో ఉత్తమ విద్యలో రాణించి సమాజంతో పాటు కుటుంబానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు. కొంతమంది అసాంఘిక వ్యక్తులు చాక్లేట్ లలో కొన్ని పదార్థాలలో మత్తు మందును కలిపి యువత జీవితాలలో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటివారి పట్ల చట్టపరంగా శిక్షిస్తామని పేర్కొన్నారు. మేజర్ కాని విద్యార్థులు రోడ్లపై వాహనాలు నడిపి శిక్షలకు గురి కావద్దని హితవు పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య రావుల సత్యనారాయణరెడ్డి హేమంత ఎన్సిసి అధికారి దూడల వెంకటేశ్ సైదులు పరమేశ్వరరావు సైదులు రాధిక శ్రీధర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు







**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 07:** కొంపల్లి లో సక్రమంగా లేని ఆటోలు నంబర్ ప్లేట్ లు సరిగా లేని ఆటోలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ట్యాగ్ లు మరియు థ్రెడ్ లతో ఆటోల నంబర్ ప్లేట్ లను దాచిపెట్టాన వారి పై చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు బుక్ చేసారు నాలుగు వైపులా ఆటో నెంబర్ లు లేని వారిపై కేసులు కూడా బుక్ చేసారు. ఆటోలు, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ఆటోలలో సెల్ ఫోన్ డ్రైవింగ్ మానుకోవాలని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు, మరియు ఎస్ఐ శ్యామ్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## పెబ్బేరు మండలంలో సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

– ఎంపీడీఓ రవీందర్



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 07:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రవీందర్ అధికారులను ఆదేశించారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో సర్వే స్టిక్కరింగ్ ను గురువారం రెండో రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రవీందర్ మాట్లాడుతూ కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పుగా లేకుండా నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.సర్వే సమయంలో కుటుంబ సభ్యుల వివరాల నమోదులో తప్పులు దొర్లకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తాగుబోతుల కు అడ్డాగా జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లోని పార్కులు

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 07:** గత నెల ప్రజావాణిలో పార్కులను అభివృద్ధి చెయ్యాలని సిపిఐ వినతి పత్రం ఇస్తే ఇప్పటి వరకు సంబంధిత అధికారులు స్పందించలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేసి వెంటనే అభివృద్ధి అయ్యేలా చూడాలని నేడు గాజుల రామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి సిపిఐ బృందం మరోసారి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ తో మాట్లాడుతూ జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లోని పార్కులు నిరుపయోగంగా ఉన్నాయని అందులో మట్టి వ్యర్థాలు వేస్తున్నారని రాత్రి సమయంలో గంజాయి మందు బాబులకు అడ్డగా మారాయని కావున వెంటనే మరమత్తులు చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని చెప్పారు.అదే విదంగా రాజీవ్ గృహకల్ప లో రోడ్డు కు ఇరు వైపులా డబ్బాలు వేసుకొని ఆ వ్యాపారం మాటున వెనుక ఉన్న స్థలాన్ని ఆక్రమించడానికి చూస్తున్నారని ఇదే విషయం పత్రికల్లో వచ్చాయని దింట్లో జి హెచ్ ఏం సి కాంట్రాక్టర్ హస్తం ఉందని కూడా వచ్చాయని దీన్ని అలాంటి వారు మునిసిపాలిటీ కు ఎలాంటి సంబంధం ఉన్నా వెంటనే వారి పై చర్య తీసుకోవాలని కోరారు. లేకపోతే దీన్నే అదునుగా చూసుకొని ఇతర మునిసిపల్ వారు కూడా పని చేసే అవకాశం ఉందని అన్నారు. అలాగే జగద్గిరిగుట్ట రోడ్ నంబర్ 1 లో సీసీ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందని కొత్త రోడ్డు వేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ సహా దేవ్ రెడ్డి ఇమామ్ వెంకటేష్ లు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నలుగురు ఆకతాయిలు అరెస్టు












**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 07:** బాలానగర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలానగర్ జోన్ ఏసీబీ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ప్రగతి నగర్ లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహాన్ని తీవ్ర ధ్వంసం చేసిన నలుగురి దుండగులను బాచుపల్లి పోలీసులు బాలానగర్ ఎస్వోటి పోలీసులు అరెస్టు చేశారు. నవంబర్ 4వ తేదీ అర్ధరాత్రి సమయంలో ప్రగతి నగర్ లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని జెగ్గా మరియు సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న బాచుపల్లి పోలీసులు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బాచుపల్లి మరియు బాలానగర్ ఎస్వోటి పోలీసులు మధ్యాహ్నం సమయంలో బాచుపల్లి మరియు బాలానగర్ జోన్ ఎస్వోటి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితులని విచారించగా ప్రగతి నగర్ లేక్ వ్యూ కాలనీలో రాత్రి సమయంలో వచ్చే వారమని గాంధీ విగ్రహం ఏర్పాటు చేసిన తర్వాత ఇక్కడ మద్యం సేవించడం ఇబ్బందిగా ఉందని భావించి విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు విచారణలో తెలిపారని చెప్పారు ఈ కేసులో నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసినందుకు గాను బాలానగర్ జోన్ డిసిపి, బాచుపల్లి ఇన్ స్పెక్టర్, ఏసీబీ కూకట్ పల్లి బాలానగర్ జోన్ ఎస్ఓటీ సిబ్బందిని అభినందించారు.

# మిస్టర్ పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే బిడ్డా తోలు తీస్తా - ప్రణవ్ బాబు



ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 07 :** హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతి లేకుండా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే నీ తోలు తీస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు హెచ్చరించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డికి ప్రజల్లో ఏదో రకంగా ఉండాలనే ఫోబియా ఉందని అన్నారు. ఖాళీగా ఉన్న సమయంలో రీల్స్ చేసుకునే కౌశిక్ రెడ్డి పని లేనప్పుడల్లా ప్రజలతో పిచ్చి, పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పని చేసే పార్టీ అని, తాము మాట ఇస్తే తప్పమని అన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ చూపించారు. ప్రోటోకాల్ ప్రకారం అభివృద్ధి పనుల్లో పాల్గొంటే తప్పు లేదని, కానీ అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీకి సంబంధించిన మాటలు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతటా నిలదీస్తారని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు పాలక వర్గాలు అతను నియమించలేదని, మేము అధికారంలోకి వచ్చాక అన్నిటికి పాలక వర్గాలు నియామకం చేస్తున్నామని అన్నారు.దళిత బందు అతని ప్రభుత్వ హయాంలో పెట్టారని, అప్పుడు అందరికీ ఎందుకు ఇవ్వలేదని, ఇప్పుడు దళితుల పై మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. అతని అండతో బిఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోలేదని అన్నారు. త్వరలో అన్నిటి పై విచారణ చేయిస్తానని అన్నారు. ఎమ్మెల్యే చేసిన అవినీతిని పూర్తి స్థాయిలో ఆధారాలతో బయట పెడతామని అన్నారు. నియోజక వర్గంలో ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యేగా ఉండి హుందాగా ఉండాలని, ముఖ్యమంత్రి పై గానీ, కాంగ్రెస్ పార్టీ పై గానీ విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు. దళిత బందు లో అనేక అవకతవకలు జరిగాయని, దళిత బందు పథకంలో డబ్బులు రాని వారు ఆందోళన చెందవద్దని, డబ్బులు లబ్దిదారుల అకౌంట్ లో ఫ్రీజ్ అయి ఉన్నాయని, త్వరలో వారికి డబ్బులు అందే విధంగా చూస్తామని అన్నారు. పూర్తి స్థాయి మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ప్రణవ్ తో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయలేని దద్దమ్మలు కాంగ్రెస్- టీఆర్ఎస్ పార్టీలు

పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్

గుండ్ల చెరువు అభివృద్ధిని మరిచిన నాయకులు

రైతుల ఉసురు గోస మీకు తాకుతుంది

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 07** :జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మి కుంట-జగ్గయ్య పల్లె శివారులోని గుండ్ల చెరువు గత ఆరు నెలలుగా మత్తడి గండి పడి రైతులకు మరియు ఆబాది జమ్మికుంట-జగ్గయ్య పల్లె గ్రామ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది అవుతున్నప్పటికీ పట్టించుకోని కాంగ్రెస్- టీఆర్ఎస్ పార్టీలు వారి ఆధ్వర్యంలో చెరువు దగ్గర గొడవ పడడం చాలా సిగ్గుచేటని రైతుల పంట ఇంటికి వచ్చే సమయంలో కూడా మత్తడి గండిని పూడ్చి (మరమ్మతులు) చేయకపోవడం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని వారు పండించిన



పంటను వల్లభాపూర్ జగ్గయ్య పల్లెల మీదుగా జమ్మికుంట మార్కెట్ కు వస్తే ట్రాక్టర్ ఎక్కువ అవుతుందని రైతులు మున్సిపల్ చైర్మన్ కానీ, కాంగ్రెస్ నాయకులకు కానీ మొరపెట్టుకున్నా కూడా చిన్న గండిని పూడ్చి లేని దద్దమ్మలని బిజెపి నాయకులు బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జీడి



మల్లేష్, ఆకుల రాజేందర్, ఠాగూర్ రాజేష్, కొమ్ము అశోక్, కైలాస కోటి గణేష్ , బచ్చు శివన్న, ఇటికాల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, ఏ,రామస్వామి, పోడేటి అనిల్, దార కృష్ణ, ఎర్ర వెంకటేష్, ముద్దం మధు తదితరులు పాల్గొన్నారు,

## అప్పుల బాధలు తాళలేక బాసర గోదావరి నదిలో దూకి ఇద్దరు మృతి

**షణ్ముఖ వెలుగు బాసర ప్రతినిధి నవంబర్ 6** నిర్మల్ జిల్లా బాసర లో అప్పుల వారి వేధింపులకు ఓ కుటుంబం బలైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..నిజామాబాద్ జిల్లా కేంద్రం,లోని నాల్కల్ రోడ్డులో ఉప్పలించి వేణు.అతని భార్య అనురాధ, కూతురు పూర్ణిమ నివాసం ఉంటున్నారు. వీరు నిజామాబాద్ జిల్లా కేంద్రంగా చిరు వ్యాపారం చేసుకుంటున్నారు. గంజ్ మార్కెట్లో ఇద్దరు వ్యాపారులైన రోషన్, వికాస్ దగ్గర వేణు సుమారు 3 లక్షల రూపాయల అప్పు తీసుకున్నాడు. తీసుకున్న అప్పు సకాలంలో తీర్చలేదని, అందుకు చక్రవడ్డీ వేసి కట్టాలని, లేకుంటే వయసున్న వారి కూతురు సంగతి తేలు స్తామని ఇంటికి మనుషులను పంపి బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపులు తట్టుకోలేక తనువు చాలించాలని మూకుమ్మడిగా నిర్ణయం తీసుకున్నారు.



బుధవారం బాసరకు కుటుంబ సమేతంగా చేరుకుని మొదటి ఘాట్ వద్ద గోదావరిలో పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన గమనించిన స్థానికులు కొందరు తల్లిని కాపాడారు.తండ్రి మృతదేహం లభ్యం కాగా, పూర్ణమ మృతదేహం ఈరోజు లభ్యమైంది గట్టిగా చేపట్టిన బాసర పోలీస్ ఎస్సై గణేష్ సాలాపూర్ దగ్గర లో మృతి దేహం లభ్యం అయింది కాగా, అప్పుల వారి బెదిరింపులు, వేధింపులు భరించలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్యకు తెగబడ్డామని తల్లి అనురాధ తెలిపింది. సంఘటన తెలుసుకొని. ఎస్పీ. జానకి షర్మిల. భైంసా ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు అలాగే. స్థలం వద్ద కు చేరుకున్న సిఐ మల్లేష్ బాసర ఎస్సై గణేష్ ముధోల్ ఎస్సై మహేష్ వివరాలు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు

## జాకీల సాయంతో లేపిన అమ్మవారి ఆలయం..



**చెన్నై:** పొన్నేరి సమీపం తిరేవేంగిడపురం గ్రామంలో కృష్ణన్ మారియమ్మన్ ఆలయం ఉంది. ఈ ఆలయంలో వినాయకుడు, ఆంజనేయుడు, దుర్గ, షణ్ముగ, కౌమారి, వైష్ణవి, మహేశ్వరి తదితర దేవతామూర్తులకు ప్రత్యేక సన్నిధులు నిర్మించారు. ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం జరిగే పూజలకు భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. ఆలయం సమీపంలోని రోడ్డును పునరుద్ధరించే ప్రతిసారి రోడ్డు ఎత్తు పెరుగుతోంది. దీంతో, ఆలయం రోడ్డు కంటే కిందకు వెళ్లింది. ప్రస్తుతం పొన్నేరి పరిసర ప్రాంతాల్లో జాకీలతో సాయంతో 'లిఫ్టింగ్' విధానంలో భవనాల ఎత్తు పెంచే పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో, ఈ లిఫ్టింగ్ విధానంలో ఆలయం ఎత్తు పెంచాలని నిర్వాహకులు నిర్ణయించారు. ఓ సంస్థ సాయం తో జాకీలు ఏర్పాటుచేసి క్రమక్రమంగా లిఫ్టింట్ చేశారు. 20 రోజుల లిఫ్టింగ్‌లో ఆలయం మూడడుగుల ఎత్తు లేపారు. మరో రెండు నెలలో ఆలయంలో జీర్ణోద్ధరణ చేపట్టి కుంభాభిషేకం నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు ఆర్ఎన్ బాలాజి సర్కార్ తెలిపారు.

## సీఐఏ చీఫ్‌గా ఇండియన్‌కు ఛాన్స్?

న్యూయార్క్: సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్‌కు అవకాశం దక్కనున్నది. అమెరికా కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారతీయ సంతతికి వ్యక్తికి ఆ కీలక పదవిని అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ కోసం ఏపని అయినా చేసేందుకు కశ్యప్ సిద్దంగా ఉన్నారు. అయితే కశ్యప్ పటేల్‌కు గుజరాతీ మూలాలు ఉన్నాయి. ఈస్ట్ ఆఫ్రికాలో ఆయన పేరెంట్స్ పెరిగారు. 1970 దశకంలో ఆయన తండ్రి ఉగాండా నుంచి వలస వచ్చారు. 1980లో న్యూయార్క్ గార్డెన్ సిటీలో ఆయన జన్మించారు. హిందువుగా ఆయన పెరిగారు. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. రిచ్‌మండ్ యూనివర్సిటీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. న్యూయార్క్‌లో లా డిగ్రీ చదివారు. యూకేలోని యూనివర్సిటీ కాలేజీ లండన్ ఫాకల్టీ ఆఫ్ లాస్ నుంచి ఇంటర్నేషనల్ లా సర్టిఫికేట్ పొందారు. రక్షణశాఖ మాజీ కార్యదర్శి క్రిస్టోఫర్ మిల్లర్ వద్ద పనిచేశారు. నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్‌లో కౌంటర్ టెర్రరిజం సీనియర్ డైరెక్టర్‌గా చేశారు. గతంలో డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ సమయంలో.. ఐసిస్, ఆల్‌ఖయిదా కీలక నేతల హత్యలకు మిషన్ నడిపించారు. హౌజ్ కమిటీకి



చెందిన ఇంటెలిజెన్స్‌కు నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్‌గా చేశారు. 2016 ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై విచారణాధికారిగా చేశారు. లాయర్‌గా అనేక కేసుల్ని వాదించారు. హత్యలు, నార్కో ట్రాఫికింగ్, ఆర్థిక నేరాల గురించి ఫెడరల్ కోర్టుల్లో వాదించారు. 2019లో ట్రంప్ టీంలో కశ్యప్ పటేల్ చేరినట్లు ఓ రిపోర్టు ద్వారా తేలింది. గత పాలన సమయంలో సీఏఐ డిప్యూటీ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్‌ను నియమించాలని ట్రంప్ ప్లాన్ వేసినట్లు తెలిసింది.

## మరణశిక్షపై ఏఐ లాయర్‌కు ప్రశ్న వేసిన సీజేఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ:** చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఇవాళ ఢిల్లీలో నేషనల్ జుడిషియల్ మ్యూజియంను ప్రారంభించారు. ఆ సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన లాయ ర్‌కు ఓ ప్రశ్న వేశారు. ఏఐ లాయర్‌ను ఆయన తన ప్రశ్నతో పరీక్షించారు. భారత్‌లో మరణశిక్ష రాజ్యాంబద్ధమేనా అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కృత్రిమ మేధకు చెందిన లాయర్ సమాధానం ఇచ్చారు. అడ్వకేట్ టై కట్టుకుని, కంటి అద్దాలు ధరించిన ఆ ఏఐ లాయర్ మాట్లాడుతూ.. అవును, మరణశిక్ష భారత్‌లో రాజ్యాంగబద్దమే అని పేర్కొన్నారు. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే ఆ శిక్షను ఖరారు చేస్తారని, చాలా హేయమైన నేరాలకు సుప్రీంకోర్టు ఆ శిక్ష వేస్తుందన్నారు. ఏఐ లాయర్ ఇచ్చిన సమాధానంతో సీజే




చంద్రచూడ్ ఆశ్చర్యపోయారు. స్మైల్ ఇస్తూ ఆయన అక్కడ నుంచి కదిలారు. సోమవారం నుంచి కొత్త సీజేగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బెంగళూరులో మెరిసిన బ్రిటన్ మాజీ ప్రధాని.. భార్యతో కలిసి కాఫీషాప్‌లో సందడి

బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ బెంగళూరులో మెరిశారు. తన భార్య అక్షతా మూర్తి తో కలిసి ఓ కాఫీ షాప్‌లో సందడి చేశారు. స్థానికులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆకట్టుకున్నారు. రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి ఇటీవలే బెంగళూరులోని థర్డ్ వేవ్ కాఫీ షాప్‌లో కాఫీ డేట్‌ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఆ సమయంలో కాఫీ షాప్‌కు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది. ఇన్ఫోసిస్ సంస్థ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సుధామూర్తి కుటుంబం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో విజయవంతంగా ఓ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతున్నప్పటికీ సాదాసీదా జీవితాన్ని గడుపుతుంటారు

## కేంద్రం కీలక నిర్ణయం

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీ -ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత చాలా పేలవమైన స్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవల్స్ రాజధాని ప్రాంతంలో 400కుపైనే నమోదవుతోంది. పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెడుతుండటంతో రాజధాని ప్రాంతంలో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు రెట్టింపు జరిమానా విధించేలా నిబంధనలను సవరించింది. రూ.30 వేల వరకూ జరిమానాను పెంచింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు రూ.5 వేల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి రూ.10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రూ.30 వేలు జరిమానా విధించనున్నారు. కాగా, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత 367గా నమోదైంది. ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, అశోక్ విహార్, బావన, ముండ్కల్, రోహిని, సోనియా విహార్, వివేక్

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని విమర్శించే స్థాయి ప్రణవ్ బాబు కు లేదు




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 07:** జమ్మికుంట లో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పర్లపల్లి రమేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ

నిన్న ఆబాధి జమ్మికుంట లో గుండ్ల చెరువులో చేపల పెంపకం కొరకు చెరువులో చేపలు కలిపే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం గత కెసిఆర్ ప్రభుత్వంలో లక్షల చేపల పిల్లలు జూలై ఆగస్టులో కలిపే వారని ఇప్పుడు ఈ ప్రభుత్వం నవంబర్ కలుపుతున్నారని దీనివలన చేపలు ఎదగవని మత్య కార్మికులకు ఎలాంటి గత కెసిఆర్ ప్రభుత్వం లక్ష చేప పిల్లల కలిపితే ఇప్పుడు ఈ ప్రభుత్వం 50 వేల చేపలు మాత్రమే కలుపుతుందని మత్స్య కార్మికుల పక్షాన మాట్లాడతా ఉంటే కొందరు కాంగ్రెస్ గుండాలు ఎమ్మెల్యే పైన దాడి చేస్తూ దుర్భాషలాడారు అట్టి గుండాల ను ఇకనైనా నిజం తెలుసుకొని బుద్ధి తెచ్చుకోవాలని వారి పైన తీవ్రంగా ఖండించిన పర్లపల్లి రమేష్ నిన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైన అసత్య ఆరోపణలు చేస్తూ దుర్భాషలాడిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పత్తి కృష్ణా రెడ్డిని తీవ్రంగా హెచ్చరిస్తూ గుడ్డలు ఊడదీసి కొడతానని నాలుక కోస్తానని తీవ్రంగా హెచ్చరించిన పర్లపల్లి రమేష్ గురువారం రోజున హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ బాబు ప్రెస్ మీట్ పెడుతూ కౌశిక్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను మరొకసారి ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి ని విమర్శించిన బూతులు తిట్టిన ప్రణవ్ బాబు ను హుజురాబాద్ నియోజకవర్గం లో ఎక్కడా తిరుగనివ్వకుండా అడ్డుకుంటూ దాడి చేయడం జరుగుతుందని పర్లపల్లి రమేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంద రాజేష్ వేల్పుల శ్రీకాంత్ ఎలుక పల్లి రాజేష్ మల్లికార్జున్ కనవేన నాగరాజ్ నాగేశ్వర్ ప్రశాంత్ కొత్త గట్టు భాస్కర్ ఎండి సలీం రిత్విక్ నవీన్ మహేష్ ఓం ప్రకాష్ ప్రవీణ్ సంపత్ రంజిత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు,

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన ముధోల్ విద్యార్థి అభిషేక్



**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతి నిధి నవంబరు 07** ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి రెజ్లింగ్ లో ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యా యులు అమీర్ ఖుస్రో, పిడి శ్రీనివాస్ తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో బుధవారం అండర్ 17 బాలుర రెజ్లింగ్ జోనల్ సెలక్షన్ లలో 10వ తరగతి విద్యార్థి అభిషేక్ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. నవంబర్ 8వ తేదీ హైదరా బాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలి.

భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్



**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబరు 07** రైతుల తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి లబ్ధి పొందాలని భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ పేర్కొన్నారు. గురువారం ముధోల్ మండలంలోని రువ్వి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ముధోల్ పిఏసీఎస్ చైర్మన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతుల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశారన్నారు. రైతులు తమ పంట ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తే వారికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉంటుందని రైతులు తమ పంట ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన అన్ని వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రువ్వి గ్రామ తాజా మాజి సర్పంచ్ లాలా బాయి గౌతమ్ బ్రాహ్మణ గావ్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాంనాథ్ నాయక్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com